క్లుప్తంగా

ప్రసవానికి ప్రభుత్వ ఆస్పత్రికే వెళ్లాలి



వెంకటాపురం(ఎం): గర్భిణులు ప్రసవానికి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని నల్లగుంట సర్పంచ్ మందల సుచరిత అన్నారు. మండలంలోని నల్లగుంట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించగా సర్పంచ్ సుచరిత ముఖ్య అతిథిగా హాజరై. మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ సురక్షితంగా అయ్యేందుకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, ఏఎన్ఎం అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, కమల, రూప, అంజలి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



వెంకటపురం(కె): మండలంలోని బడి ఈడు పిల్లలను పనిలో పెట్టకుండా బడిలో చేర్పించాలని కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అనుమంత్ అన్నారు. మండలంలోని గొత్తికోయ బెస్తగూడెంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు, వారి తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కల్పించారు. చదువుతోనే గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ చంద్రకళ, ఏఎస్ఎం సత్య నాగమణి, విమల, వార్డు సభ్యులు కృష్ణ, కుమారి, స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు నరేష్, ఇందిర, ప్రశాంత్, పద్మ పాల్గొన్నారు.

'ఎయిడ్స్'పై అవగాహన కలిగి ఉండాలి



ములుగు రూరల్: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ ఫండ్ వర్కర్స్ స్కీం సభ్యుడు తప్పెట్ల కిషన్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అబ్బాపూర్‌లో శనివారం ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని అన్నారు. గర్భిణులకు హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. హెచ్ఐవీ సోకిన తల్లి నుంచి పుట్టబోయే బిడ్డకు ఎయిడ్స్ సోకకుండా కాపాడవచ్చని తెలిపారు. సందేహం ఉండే వెంటనే హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ సురక్ష కేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు తిరుమల, సుజాత, అంగన్‌వాడీ టీచర్ భాగ్య, ఆశా కార్యకర్త కవిత, స్కీం వర్కర్ రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకావద్దు

టేకుమట్ల : విద్యార్థులు వ్యసనాలకు లోనుకావద్దని ఎస్సై చల్ల రాజు కోరారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు కుర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. గుట్కా, సిగరెట్, గంజాయి, తదితర మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే జీవితంలో ఏమీ సాధించలేరని చెప్పారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు.

సౌకర్యాలు అంతంతే..!

- ఆశ్రమ పాఠశాలను పట్టించుకోని అధికారులు
- అవస్థలు ఎదుర్కొంటున్న విద్యార్థులు



నిర్వహణ లేకపోవడంతో అధ్వానంగా మారిన మరుగుదొడ్లు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాల్వపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతోంది. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆశ్రమ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని అధికారులు గొప్పలు చెబుతున్నారే తప్ప సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. బాడిబాట కార్యక్రమంలో పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని ప్రచారం చేస్తున్నా ఆచరణలో అమలుకావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

టాయిలెట్లు ఉన్నా లేనట్టే..!

పాఠశాలల్లో మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నా వినియోగంలో లేవు. మరుగుదొడ్లలో ట్యాప్‌లు ఊడిపోయాయి. మరుగుదొడ్ల నిర్వహణ గాలికొదిలేయడంతో కంపు కొడుతున్నాయి. దీంతో విద్యార్థులు మాల, మూత్ర విసర్జనకు ఆరుబయటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాలకు కొద్ది దూరంలో వాగు ఉండడంతో విద్యార్థులు మల, మూత్ర విసర్జన కోసం బయటకు వెళ్తున్నారు. ఈక్రమంలో నాలుగు రోజుల క్రితం ఇద్దరు విద్యార్థులపై కోతులు దాడి చేశాయి. మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో అధికారుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు కూడా పని చేయడం లేదు. సోలార్ లైట్ల ఏర్పాటుకు లక్షలాది నిధులు ఖర్చు చేసిన ప్రయోజనం లేకుండా పోయింది.

ప్రమాదకరంగా ప్రహరీ..

పాఠశాల ఎదుట ప్రహరీ గోడ ప్రమాదకరంగా ఉంది. గోడ పగుళ్ల తేలడంతోపాటు ఒక వైపు ఒరిగి ఉంది. భారీ వర్షాలకు ప్రహరీ కూలిపోయే



ప్రహరీ నిర్మించకుండా వదిలేసిన ప్రదేశం

ప్రమాదం ఉంది. వాగుపై కనీసం పది మీటర్ల మేరకు గోడ నిర్మించకుంటే వర్షకాలంలో విషపురుగులు పాఠశాలలోకి ప్రవేశించే ప్రమాదం లేకపోలేదు. మరో నాలుగైదు మీటర్ల పొడువు గోడ కూడా లేపోవడంతో కట్టెలను అడ్డుగా కట్టారు. గిరిజన విద్య అభివృద్ధి కోసం కోట్లా నిధులు ఖర్చు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు కానీ కాల్వపల్లి ఆశ్రమ పాఠశాలలో కనీసం మరుగుదొడ్ల మరమ్మతులకు, అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణం చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలలు పునఃప్రారంభమై రెండు వారాలు గడుస్తున్నా.. పాఠశాలల్లో ఏమేరకు సౌకర్యాలు ఉన్నాయి.. విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలేమిటి.. అనే విషయాన్ని పరిశీలించేందుకు అధికారులు పాఠశాలలను సందర్శించిన దాఖలాలు లేవని విద్యార్థుల



నిరుపయోగంగా ఉన్న సోలార్ లైట్లు

తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంక్షేమశాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడడం లేదని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. గిరిజన సంక్షేమశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కాల్వపల్లి పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు, ఆదివాసీ నాయకులు కోరుతున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఏటూరునాగారం: యువత క్రీడల్లో రాణించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం పార్టీ కార్యాలయం వద్ద యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలు నిత్యం ఆడటం వల్ల మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఇదిలా ఉండగా.. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీసం వీరయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే సీతక్క ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, నాయకులు ఖలీల్, ఎల్లయ్య,



వాలీబాల్ కిట్ అందజేస్తున్న సీతక్క

సులేమాన్, అక్షిత్, నర్సింగరావు, లాలయ్య, పోశయ్య, రామయ్య, మధుబాబు, రియాజ్, శ్రీనివాస్, రవి, లక్కి, గౌస్, శ్రీనివాస్, వినయ్, రమేష్, సుమలత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఎం కిసాన్ కేవైసీ చేయించుకోవాలి

ఏటూరునాగారం: అర్హులైన రైతులు పీఎం కిసాన్ రైతు పెట్టుబడి సాయాన్ని పొందేందుకు మీసేవా కేంద్రాల్లో కేవైసీ చేయించుకోవాలని ఏఈఓ రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 10, 11వ వార్డుల్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రైతుల వివరాలను నమోదు చేసుకొని కేవైసీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 14వ దశలో ఇచ్చే రైతు పెట్టుబడి సాయాన్ని అర్హులైన వారు పొందాలన్నారు. అందుకు వ్యవసాయశాఖ అనుసంధానంగా కేవైసీని పూర్తి చేయించుకోవాలని చెప్పారు. జాబితాను ఇప్పటి వరకు ప్రజాప్రతినిధులు, రైతు సమన్వయ సమితి సభ్యు



రైతులతో మాట్లాడుతున్న ఏఈఓ రాజు

లకు అందజేశామని తెలిపారు. జాబితాల్లో ఉన్న రైతుల వివరాలను తమకు అందజేయాలని కోరారు. కేవైసీ అప్‌డేట్ చేసిన వారికే డబ్బు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

మహదేవపూర్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు దుర్గం రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ మాధవికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. పింఛన్ రూ.6 వేలకు పెంచాలని, దివ్యాంగుల సంక్షేమ శాఖను స్వతంత్రంగా నెలకొల్పాలని, జిల్లాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ పోరాట ఫలితంగానే ప్రభుత్వం రూ.4 వేలు పింఛన్ ఇస్తోందంటూ మంద కృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ములుగు: వెంకటాపురం(ఎం) మండలంలోని పాపయ్యపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బోడ రాములు, కేశవాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కావటి భాస్కర్, అనుము రాజేందర్, గొల్లపల్లి రాజకొంరయ్య, ఎలగొండ మొగిలి, తారల రమేశ్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కండువాకప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం ధీమా వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథాచేసిన బీఆర్ఎస్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్ర



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

మంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, బండి శ్రీనివాస్, మూడ్ వీరేష్, చెన్నోజు శ్రీనివాస్, కొండ తిరుపతి, రాంబాబు, నక్క సదయ్య, వెంకటేష్, చిర్ర హరీశ్, జీవన్, ప్రభుదాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి రాజకీయ శిక్షణ తరగతులు

భూపాలపల్లి అర్బన్ : ఈనెల 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో ఏఐఎస్ఎఫ్ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి జోసెఫ్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు. పూలే, భగత్‌సింగ్, అంబేడ్కర్, పెరియర్, నారాయణగురు వంటి స్ఫూర్తిప్రదాతల జీవిత చరిత్రలను, డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగించి ఆంగ్లేయులకు తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి చరిత్రను వక్రీకరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హామీలపై ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తారా?



సమావేశంలో మాట్లాడుతున్న ఇర్సవడ్ల వెంకన్న

ఏటూరునాగారం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీపై ప్రజలు ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తారా..? అని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాజ బోగాలు అనుభవించి ఏం మాట్లాడుతున్నారో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అర్థం కావటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రైతన్నలు పెరుగన్నం తిని అరుగు మీద పడుకోవచ్చని మీరు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తానని.. రైతును రాజును చేస్తామని చెప్పిన కేసీఆర్ మాట తప్పాడని అన్నారు. తెలంగాణలో దొరల గడీల పాలన నడుస్తుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ కి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది పేద బడుగు బలహీన అన్ని వర్గాల, ప్రతి ఒక్కరి కన్నీళ్లు తుడుస్తుంది అన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ఎంపీటీసీ శ్రీలత, ఖలీల్ ఖాన్, నర్సింహారావు, చిన్న ఎల్లయ్య, ఉపసర్పంచ్ కర్ల అరుణ, కట్కూరి రాధిక, పోషయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సికిల్ సెల్ టెస్టులు నిర్వహించాలి

ములుగు: అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ సికిల్ సెల్ టెస్టులు నిర్వహించాలని రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పోరిక రవీందర్ సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 08వ తేదీ వరకు పాఠశాలల్లో పర్యటించి నమూనాలను సేకరించాలని అన్నారు. ఒకవేళ విద్యార్థికి పాజిటివ్ వస్తే తిరిగి రెండోసారి నివృత్తి చేసుకోవడానికి టీ హబ్‌కు నమూనాలను పంపించాల్సి ఉంటుందని తెలిపారు. డాక్టర్ ప్రసాద్, వెల్‌నెస్ సెంటర్ వైద్యులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సికిల్ సెల్ ఎనిమియా వ్యాధిపై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు సికిల్ సెల్ వ్యాధిబారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రతి గిరిజన విద్యార్థి నుంచి రక్తనమూనాలు సేకరించనున్నట్లు వెల్లడించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్యచికిత్సలు అందిస్తుందని, రోగుల వివరాలను గోప్యంగా ఉంచనున్నట్లు వివరించారు. అనంతరం తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మమత, జెడ్పీఎస్ఎస్ హెచ్ఎం జనగాం బాబురావుతో సికిల్ సెల్ వ్యాధిపై చర్చించి స్క్రీనింగ్ పరీక్షలకు పిల్లలు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అధికారులు తమవంతుగా అవగాహన కల్పించి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రవీందర్



వెంకటాపురం(ఎం): వ్యాధిపై చర్చిస్తున్న శ్రీకాంత్

పాలంపేట పాఠశాలలో బ్యాగ్ లెస్ డే



ఫిల్టర్‌బెడ్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

వెంకటాపురం(ఎం): రాష్ట్ర విద్యాశాఖ ఆకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రతినెలలో నాల్గో శనివారం బ్యాగ్ లెస్ డే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. దీంతో పాలంపేట జెడ్పీఎస్ఎస్ విద్యార్థులకు శనివారం బ్యాగ్ లెస్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి తెలిపారు. పాలంపేటలోని మిషన్ భగీరథ ఫిల్టర్‌బెడ్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా మంచినీటి శుద్ధి విధానాన్ని మిషన్ భగీరథ ల్యాబ్ టెక్నీషియన్స్ పవన్, ప్రవంతి, మహేశ్‌లు విద్యార్థులకు వివరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, ఏడుకొండలు, అనిల్‌కుమార్, బాలాజీ, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు

మల్హర్ : రైతులకు నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేశ్ డీలర్లకు స్పష్టం చేశారు. మండలంలోని కొయ్యూరులోని మన గ్రోమోర్, అగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లోని షాపులను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. న్యాణత, ప్రమాణాలను పరీక్షించడానికి విత్తనాలను సేకరించి రాజేంద్రనగర్‌లోని పరీక్ష కేంద్రానికి పంపించారు. డీలర్లందరూ విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్‌ల్లో నమోదు చేయాలని చెప్పారు.

పేదలకు అండగా కేంద్ర ప్రభుత్వ పథకాలు



ములుగు రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు

ములుగు రూరల్: పేదలకు అండగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెడుతుందని గోవిందరావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోవిందరావుపేట మండలం పస్రాలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో తొమ్మిది సంవత్సరాలు సుపరిపాలన అందించారని అన్నారు. గడప గడపకూ తిరుగుతూ పథకాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు సోమల్లు, వీరబోయిన సతీష్, బొంతల రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలపై బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వెంకటాపురం ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పాలవారివీధిలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను అందజేస్తు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు చక్రపాణి, మహిళ మోర్చా అధ్యక్షురాలు అంకాల దుర్గ, శేఖర్, లక్ష్మీపతి, ఈశ్వరావు, సోముల శ్రీ కిషన్, నవీన్, విజయ్ ఉన్నారు.

విద్యాశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

ములుగు రూరల్: విద్యాశాఖలో ఉన్న ఖాళీలు ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ మేర్గు మణికంఠ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ క్వాలిటీ కన్వీనర్ బద్దం సుదర్శన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కేజీ టూ పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకాలంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించాలన్నారు. ఎంఈఓ పోస్టుల్లో రెగ్యులర్ అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఎంఈఓలు లేక విద్యావ్యవస్థ పర్యవేక్షణ లేక కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు మమాన్‌యాదవ్, శ్రీను, చందు, జశ్వంత్, అఖిల్, వరుణ్, రావణ్, మహేష్, పూర్ణచందర్, సంతోష్, సందీప్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సారంపల్లి రాజిరెడ్డి తండ్రి సారంపల్లి ఉప్పల్ ఇటీవల మృతి చెందగా శనివారం ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. బాధిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అశాడపు మల్లయ్య, యూత్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, నాయకులు పురుషోత్తం నరసింహులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామకమిటీ అధ్యక్షుడు పురుషోత్తం, రమేష్, జగన్, సోమయ్య, నల్లమొక్క రవి పాల్గొన్నారు.

ములుగు రూరల్: మండలంలోని మదనపల్లికి చెందిన పోరిక జైసింగ్, భీంసింగ్‌లు మృతి చెందగా వారి కుటుంబాలను గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ పరామర్శించారు. ఈ మేరకు శుక్రవారం జైసింగ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సర్పంచ్ పోరిక రాంకుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, కునూరు మహేష్‌గౌడ్, బైకాని ఓదెలు, రాజు, నవీన్, తదితరులు ఉన్నారు.



ఎస్ఎస్‌తాడ్వాయి: పరామర్శిస్తున్న సీతక్క

ఆర్థిక సాయం

గోవిందరావుపేట మండలం పస్రా పంచాయతీ పరిధి మొద్దులగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ బుచ్చమ్మ ఇళ్లు శుక్రవారం రాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా ఆమె కుటుంబానికి శ్రీ రామక్రిష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం రూ.4వేలు అందించారు. ట్రస్టు చైర్మన్ నాగరమేష్, శ్రీకాంత్, రమేష్, దీపక్, తేజ, వంశీ, ప్రశాంత్, రాజు, గణేష్, సందీప్, నవీన్, ఆదినారాయణ, మహేష్, నరేష్, వీరస్వామి పాల్గొన్నారు.



ములుగు రూరల్: సాయం అందజేస్తున్న దాతలు

జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీ

వాజేడు: మండల పరిధిలోని టేకులగూడెం గ్రామ శివారులో 163 నంబర్ జాతీయ రహదారిపై పేరూరు ఎస్సై రుద్రారపు హరీశ్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు తెలంగాణా నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి సోదాలు చేశారు. ప్రయాణికులను ప్రశ్నించడంతోపాటు వారి ఆధారాలను పరిశీలించారు. బ్యాగులను సోదాలు చేశారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేసిన పోలీసులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించారు.



బ్యాగులు సోదా చేస్తున్న పోలీసులు